APTEL/25/A2844

# క్రై కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం   తెలుగు దిన పత్రిక

సంపుటి : 01   సంచిక : 41   క్రిష్ణా,   బుధవారం   05- 11 - 2025   పేజిలు : 4   వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రై కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


# మొంథా తుఫాన్ బాధిత రైతులకు జగన్ పరామర్శ..

## కూటమి సర్కార్‌పై సంచలన వ్యాఖ్యలు..



**పెడన,( క్రై%శీ% కౌంటర్ ) నవంబర్ 4** మొంథా తుఫాన్ ఏపీలో విధ్వంసమే సృష్టించింది.. కృష్ణా జిల్లాలో తుఫాన్ బాధిత రైతులను కలిసిన వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. పంట నష్టంపై ఆరా తీశారు..

ప్రభుత్వం నుంచి ఏ మేరకు సాయం అందిందని అడిగి తెలుసుకున్న ఆయన.. కూటమి సర్కార్‌పై ధ్వజమెత్తారు.. రాష్ట్రంలో రైతు పరిస్థితి తెలుసుకోవాలంటే గ్రౌండ్ లోకి తిరిగి చూస్తే అర్థం అవుతుంది.. ఈ ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా, నిర్దయగా వ్యవహరిస్తుందని ఫైర్ అయ్యారు.. గోదావరి జిల్లాల నుంచి కర్నూల్ వరకు తుఫాను ఎఫెక్ట్ ఉంది.. రాష్ట్ర వ్యాప్తంగా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. గతంలో ఎప్పుడూ ఊహించని విధంగా పంట పొలాలు మొత్తం నేట మునిగాయి.. తీవ్ర గాలులకు పంటలు దెబ్బతిన్నాయి.. రైతుల ఆరుగాలం కష్టం కోల్పోయారు.. పత్తి, మొక్కజొన్న, బత్తాయి పంటలు నాలుగు లక్షల ఎకరాల్లో మునిగాయి.. 18 నెలల చంద్రబాబు ప్రభుత్వంలో 16 సార్లు ప్రకృతి విపత్తులు సంభవించాయి.. 18 నెలలుగా ఒక్క రైతుకైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చారా..? ఇన్సూరెన్స్ డబ్బులు, పెట్టుబడి సాయం అందిందా..? అనినిలదీశారు వైఎస్ జగన్.

పూర్తిగా ఈ ప్రభుత్వం రైతుల వెన్ను విరిచిందని విమర్శించారు జగన్.. చివరికి ఉచిత పంటల బీమా కూడా లేకుండా పోయింది.. ఒక్కొక్క రైతు వేల రూపాయల నుంచి లక్షల్లో నష్టపోయారు.. ఎరువులు కూడా బ్లాకులో కొనుక్కోవాల్సి వచ్చింది. ఇంత దారుణ పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేవన్నారు.. ఇన్ని కష్టాలతో పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేవు.. ప్రతీ అడుగులో కూడా రైతు నష్టపోతున్నారనన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అండగా నిలబడ్డాం.. ఒక్క రైతు కూడా భయపడలేదు.. అందరికీ భరోసా ఉంది.. అన్న ఉన్నాడన్న ధైర్యంతో ఉండేవారు.. డబ్బులు వస్తే తర్వాత సీజన్ పెట్టుబడి పెట్టడానికి డబ్బులు అందేవి.. ఏ రైతు కూడా ఈ ప్రభుత్వంలో సంతోషంగా లేరన్నారు.. ఆర్బీకేల పరిధిలో సచివాలయంతో అనుసంధానమై ఈ క్రాప్ బుకింగ్ నమోదయ్యేది.. రైతుకు ఎప్పుడు ఏ పంటకు ఇబ్బంది జరిగినా నష్టపరిహారం అందేది.. ప్రభుత్వం రైతులకోసం ఉంటుంది అనే భరోసా లభించేది.. ఎక్కడ పంట రేట్లు తగ్గినా ప్రభుత్వం స్పందించేది.. మార్క్ ఫెడ్ ద్వారా మార్కెట్ లో కాంపిటీషన్ క్రియేట్ చేసి పంటలకు గిట్టుబాటు ధరలు ఇచ్చే వాళ్లం.. సీఎం యాప్ సాయంతో గతంలో అన్నీ అందుబాటులో ఉండేవి.. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేశామని గుర్తుచేశారు.

# జగన్ కాన్వాయ్ లోని వాహనాలు పరస్పరం ఢీకొని పలువురికి స్వల్ప గాయాలు









**ఉయ్యూరు,(క్రై%శీ% కౌంటర్ )నవంబర్ 4** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా రైతులను పరామర్శించే పర్యటనకు బయలుదేరి వస్తుండగా జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ లో వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద ఢీకొన్న జగన్ కాన్వాయ్ వాహనాలు జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు పరస్పరం ఢీకొని పలువురికి స్వల్ప గాయాలు జగన్ కాన్వాయ్‌లోని వాహనాలు ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ప్రజలు పలు ఇబ్బందులకు ఎదుర్కొన్నారు.

# విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి .. జిల్లా కలెక్టర్

**గన్నవరం,(క్రై%శీ% కౌంటర్) నవంబర్ 4** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులు వేగవంతం చేసి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం ఆయన గన్నవరం విమానాశ్రయం విశిష్ట అతిథుల భవనంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఎయిర్ పోర్టు, రెవెన్యూ, పంచాయత్ రాజ్, ఇరిగేషన్, డ్రైనేజీ, ఆర్డబ్ల్యూఎస్, రహదారులు భవనాలు తదితర శాఖల అధికారులతో విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనుల పురోగతి, సమస్యలపై సమీక్షించారు. న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవన నిర్మాణం, సీలింగ్, ఎలివేషన్ పనులు, వాహనాల పార్కింగ్ ఏరియా, డ్రైనేజీ, ఇతర మౌలిక వసతుల ఏర్పాటు తదితర అభివృద్ధి పనులు, భూసేకరణ సమస్యలపై చర్చించారు. ఈ క్రమంలో ఎయిర్పోర్ట్ అధికారులు ఎయిర్పోర్టులో జరుగుతున్న పనుల పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్కు వివరించారు.

సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణ అభివృద్ధి పనులను అత్యంత ప్రాధాన్యతగా భావించి నిర్ణీత సమయానికి పూర్తి చేసే దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సూచనల మేరకు అవసరమైన పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి అందించాలన్నారు. అదేవిధంగా విమానాశ్రయ విస్తరణలో భాగంగా నెలకొన్న భూ సమస్యలు, కోర్టు వివాదాలు, ఏలూరు కాల్వపై వంతెన నిర్మాణం, రైతులకు పరిహారం చెల్లింపు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు.

సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న న్యూ ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. జరుగుతున్న పనుల



పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ మిగిలిన పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. సమావేశంలో గన్నవరం విమానాశ్రయ జనరల్ మేనేజర్ రామాచారి, డైరెక్టర్ లక్ష్మీ కాంత్ రెడ్డి, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, గన్నవరం మండలం తహసీల్దార్ శివయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, రహదారులు భవనాల శాఖ ఈఈ లోకేశ్వరరావు, ఇరిగేషన్, డ్రైనేజీ, ఇంజనీరింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలపై ప్రత్యేక దృష్టి

**వాటిని పరిశీలించడం దినచర్యగా పెట్టుకోవాలి**

**అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం**



ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ కార్యాలయానికి రాగానే 'మీ కోసం' అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి స్థితిని పరిశీలించాలని కలెక్టర్ రాజాబాబు ఆదేశించారు. మీకోసం అర్జీల పరిష్కారమవుతున్న తీరుపై సంబంధిత విభాగ అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సమీక్షించారు. అర్జీల ఆడిట్, సకాలంలో పరిష్కారం, రీఓపెన్ కాకుండా చూడటం, అర్జీదారులతో వ్యవహరించాల్సిన తీరు తదితరాలపై దిశానిర్దేశం చేశారు. సమస్యలను సకాలంలో సహేతుకంగా పరిష్కరించడంతోపాటు మాట్లాడే తీరు కూడా గౌరవప్రదంగా ఉండాలన్నారు. మీకోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అర్జీదారులకు ఫోన్ చేసి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ, పంచాయతీ, విద్య, రోడ్లు భవనాల శాఖల అర్జీలు ఎక్కువగా పెండింగ్‌లో ఉన్నాయని మీకోసం విభాగ జిల్లా నోడల్ అధికారి మాధురి ఈ సందర్భంగా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. సకాలంలో అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న విభాగాలు, అధికారుల వివరాలను ప్రతిరోజూ తన దృష్టికి తేవాలని ఆమెను కలెక్టర్ ఆదేశించారు. అర్జీలను పరిష్కరించడంలో జాప్యం చేస్తున్న హెచ్ఎంపాడు, పుల్లలచెరువు తహసీల్దార్లతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడారు డీపీవో వెంకటేశ్వరరావు, డీఈవో కిరణ్‌కుమార్, అర్అండ్‌బీ ఎస్ఈ రవినాయక్‌లను కూడా తన చాంబర్‌కు పిలిపించి అర్జీల పరిష్కారంలో జాప్యం ఎంత మాత్రం సరికాదని, వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో మీకోసం అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్ కృష్ణమోహన్, సూపరింటెండెంట్ నాగజ్యోతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించనున్న కింతలి విద్యుత్ సబ్‌స్టేషన్



అనకాపల్లి, నవంబరు 4 రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం తొమ్మిది గంటలకు అనకాపల్లిలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరవుతారు. 10 గంటలకు ఈపీడీసీఎల్ సర్కిల్ కార్యాలయం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం 10.45 గంటలకు కె.కోటపాడు మండలం చౌడువాడ చేరుకుని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తితో కలిసి నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2.15 గంటలకు మాడుగుల మండలం కింతలిలో సబ్‌స్టేషన్‌ను ప్రారంభిస్తారు. సాయంత్రం విశాఖపట్నం వెళతారు.

**మూడు నెలల్లో రెండు సబ్‌స్టేషన్ల నిర్మాణం!**

కె.కోటపాడు, మాడుగుల మండలాల్లోని పలు గ్రామాల్లో లోఓల్టేజీ సమస్య చాలా కాలం నుంచి వుంది. గత వైసీపీ ప్రభుత్వం ఈ సమస్యను పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లను మంజూరు చేయించారు. చౌడువాడలో రూ. 3.7 కోట్లతో, కింతలిలో రూ. 3.31 కోట్లతో ఈ ఏడాది ఆగస్టులో సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు చేపట్టి అక్టోబరు చివరినాటికి పూర్తి చేశారు. చౌడువాడ సబ్‌స్టేషన్‌తో చౌడువాడ, గరుగుగబిల్లి, మల్లంపాలెం, పైడమ్మపేట, పాచిలవానిపాలెం, గుల్లేపల్లిబీ కింతలి సబ్‌స్టేషన్‌తో కింతలి, కింతలి వల్లాపురం, పొంగలిపాక, జాలంపల్లి, అవురువాడ పంచాయతీల్లో విద్యుత్ వినియోగదారులకు లోఓల్టేజీ సమస్య తీరుతుంది.

# గన్నవరం సర్పంచ్ పై వేటు

**పదవి నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ**
**రూ.1.32 కోట్ల నిధులు దుర్వినియోగమే కారణం**
**ఉపసర్పంచ్ కు తాత్కాలికంగా సర్పంచ్ అధికారాలు**



**గన్నవరం,( క్రై%శీ% కౌంటర్)నవంబర్ 4** గన్నవరం గ్రామపంచాయతీ సర్పంచ్ నిడుమర్తి సౌజన్య పై వేటుపడింది.గ్రామపంచాయతీలో జరిగిన నిధుల దుర్వినియోగం వ్యవహారంలో జిల్లా పంచాయతీ అధికారి ఇచ్చిన నివేదిక ప్రకారం సర్పంచ్ పదవి నుంచి ఆమెను తొలగిస్తూ కలెక్టర్ బాలాజీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.
సర్పంచ్ అధికారాలను తాత్కాలికంగా ఉపసర్పంచ్ కు బదిలీ చేశారు. గన్నవరం పంచాయతీలో రూ. 1.32 కోట్ల నిధులు దుర్వినియోగం జరిగిందని జిల్లా అధికార యంత్రాంగం నిర్ధారించింది. గ్రామ కార్యదర్శి తో కలిసి నిధులను దుర్వినియోగం చేసినట్టుగా విచారణలో తేలింది.
పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి సర్పంచ్ మరియు కార్యదర్శికి 1:1 నిష్పత్తి ప్రకారం ఇద్దరు రూ. 66,05,425 చెల్లించాలని లేనిపక్షంలో సర్పంచ్ పదవి నుండి తొలగించాల్సి ఉంటుందని గతంలో నోటీస్ ఇచ్చారు. ఈ డబ్బులు చెల్లించడానికి ఆరు నెలల సమయం ఇచ్చారు. ఈ ఆరు నెలల కాలంలో సర్పంచ్ చెక్కు డ్రాయింగ్ అధికారాలు కూడా నిలిపివేశారు.
గ్రామపంచాయతీ సాధారణ నిధులు, 14వ ఆర్థిక సంఘం నిధులు,15వ ఆర్థిక సంఘం నిధులు, డ్రా చేసే అధికారాన్ని గుడివాడ డీఎల్పీఓ కు అప్పగించడం జరిగింది. దీనిపై సర్పంచి నిడమర్తి సౌజన్య కలెక్టర్ కు అప్పీలు చేసుకున్నారు. జులై 19,2024న నిడమర్తి సౌజన్య కలెక్టర్ ఎదుట వ్యక్తిగతంగా హాజరై లికిత పూర్వకంగా వివరణ ఇచ్చారు. సర్పంచ్ చేసిన అప్పీలు పై కలెక్టర్ రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా గుడివాడ డీఎల్పీఓను ఆదేశించారు.
గుడివాడ డీఎల్పీఓ విచారణ జరిపి సమగ్ర నివేదికను కలెక్టర్ కు అందజేశారు. దీంతో సర్పంచ్ చెక్ డ్రాయింగ్ పవర్ ను నిషేధిస్తూ డబ్బులు చెల్లించడానికి మరో మూడు నెలలు సమయం ఇచ్చారు. అయితే ఇచ్చిన గడువులోపు సర్పంచ్ డబ్బులు చెల్లించలేదు. దీంతో ఆమెని పదవి నుండి తొలగించడానికి నోటీస్ ఇచ్చారు. ఈ క్రమంలో మళ్లీ సర్పంచ్ నిధులు వినియోగానికి సంబంధించి ఓచర్లు ఉన్నాయని చేసిన ఖర్చుకు పంచాయతీ ఆమోదం ఉందని చెక్కు డ్రాయింగ్ అధికారాలను తిరిగి పునరుదించాల్సిందిగా కలెక్టర్ కు అభ్యర్థించారు. సర్పంచ్ అందజేసిన వివరాలు సమగ్రంగా లేకపోవడంతో నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్టు నిర్ధారించి ఆమె పదవి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తరలు జారీ చేశారు.

# తేడాది గిరిప్రదక్షిణకు విచ్చేసిన అశేష భక్తజనం

**స్వామివెంట గిరిప్రదక్షిణలో పాల్గొననున్న రెండు లక్షల మంది భక్తులు**
**సుమారు 8.5 కిలోమీటర్ల గిరియాత్ర**
**ఉదయం 8 గంటలకు పల్లకీసేవ, మధ్యాహ్నం 2 గంటలకు సత్యరథంతో గిరిప్రదక్షిణ**
**అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తం చేసిన ప్రభుత్వం**



అన్నవరం, నవంబరు 4 సత్య దేవుడి కోసం రత్న,సత్యగిరి కొండలు ఎదురుచూస్తున్నాయి. భక్తులు కోరిన కోర్కెలు తీర్చే స్వామివెంట నడిచే భక్తుల గోవిందనామస్మరణలతో పులకరించపోనున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమాలకు కార్తీక పౌర్ణమి పర్వదినం ముఖ్య వేదిక కానుంది. ఏటా కార్తీకపౌర్ణమి నాడు కాకినాడ జిల్లా అన్నవరంలో గిరిప్రదక్షిణ కార్యక్రమం జరుగుతుంది. బుధవారం కార్తీకపౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని గిరిప్రదక్షిణ కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం 8గంటలకు తొలిపావంచా వద్ద నుంచి స్వామివారి పల్లకీలో బాజాభజంత్రీలు, భక్తుల గోవిందనామస్మరణల నడుమ జాతీయరహదారి మీదుగా బెండపూడి పుష్కరకాలువ మీదుగా జరిగే గిరిప్రదక్షిణ యాత్ర సుమారు 8.5 కిలోమీటర్ల మేర సాగనుంది. ఇటీవల కాశీబుగ్గ ప్రమాద ఘటన నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగాన్ని దేవదాయశాఖ అధికారులను ఆదేశించింది. దీనిలో భాగంగా ఇప్పటికే కాకినాడ జల్లా ఎస్పీ గిరిప్రదక్షిణ మార్గాన్ని పరిశీలించారు. దేవదాయ శాఖ ప్రత్యేక అధికారిగా నియమించిన త్రినధరావు అన్నవరం దేవస్థానం ఈవో, చైర్మన్ ఇతర అధికారులతో గిరిప్రదక్షిణ రోడ్డు, అక్కడ భక్తులకు కల్పించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు 2లక్షల మం ది భక్తులు విచ్చేస్తారని అంచనాతో దానికణుగుణంగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు.
12 చోట్ల పళ్ళు, మజ్జిగ పంపిణీకి స్టాల్స్12చోట్ల భక్తులకు పులిహోర, మజ్జిగ, పళ్ల స్టాల్స్‌ను దాతల సహకారంతో పంపిణీ చేయనున్న ట్టు అధికారులు వివరించారు. పల్లకీ, సత్యరథం వెంబడి రోప్‌పార్టీతో బందోబస్తు చేపట్టనున్నారు. రథం జాతీయ రహదారిపైకి చేరే సమయంలో అరగంట ముందు భారీవాహనాలను నిలుపులద ల చేసి చిన్నవాహనాలకు వన్‌వే ద్వారా మళ్లించాలని నిర్ణయించారు. ఎక్కడికక్కడ సైన బోర్డు లు ఏర్పాటుచేయాలని, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ద్వారా భక్తులకు మార్గదర్శక సమాచారం ఇవ్వా లని కాకినాడ ఎస్పీ అధికారులకు సూచించారు.
భారీ బందోబస్తు ఇన్‌చార్జి ఆర్డీవో మల్లిబాబు మాట్లాడు తూ గిరిప్రదక్షిణకు దేవస్థానం సిబ్బంది కాకుండా 724మంది పోలీసులు, 8 మం ది సీఐలు, 16మంది ఎస్ఐలు, ఆరుగురు ఎమ్మార్వోలు, 20మంది వీఆర్వోలు భక్తులకు సేవలందిస్తారని తెలిపారు. గిరిప్రదక్షిణకు ప్రత్యేకాధికారిగా నియమించిన త్రినాధరావు దేవస్థానం సిబ్బందితో సమావేశమయ్యారు. ఉదయం, మధ్యా హ్నం గిరిప్రదక్షిణతో పాటుగా సత్యదేవుడి దర్శనానికి విచ్చేసే భక్తుల కోసం ఏర్పాట్లపై చర్చించారు. 1500 వ్రతాల నిర్వహణకు ప్రధానాలయం పక్కనే ఉన్న ప్రాకారం వద్ద అదనపు మండపాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సాయంత్రం పంపా హారతులు, జ్వాలాతోరణం, కార్యక్రమాలన్నీ నిర్దేశించిన సమయానికి జరపాలని వైదిక కమిటీకి సూచించారు.

# విజ్ఞానమా? విలాసమా?

**ఏడాదిలో మూడుసార్లు పర్యటనలు**
**ఒక్కోసారి రూ.60 లక్షలు ఖర్చు**
**పైగా ఎలక్ట్రిక్ పరికరాల కొనుగోలు**
**తిరిగొచ్చి చేసిందేమీ లేదు..!**
**కోట్ల ప్రజాధనం దుర్వినియోగం**
**రేపటి యాత్రకు బ్రేక్**




నగరాభివృద్ధికి నిధుల కేటాయింపునకు దిక్కులు చూస్తున్న కార్పొరేషన్‌లోని వైసీపీ పాలకపక్షం రూ.కోట్లు ఖర్చుపెట్టి విజ్ఞాన యాత్రలకు మాత్రం సిద్ధమవుతోంది. కార్పొరేటర్ల విజ్ఞాన యాత్ర పేరిట ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోంది. ఇలా యాత్రలకు వెళ్లినవారు అక్కడ చూసిన అభివృద్ధి, ఇతర అంశాలను నగరంలో ఎక్కడైనా అమలు చేస్తున్నారా అంటే ప్రశ్నార్థకమే. విజ్ఞానయాత్ర అంటూ విహార యాత్రలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.
ఇన్ని టూర్లా..?
ఈ ఏడాది ఏప్రిల్ 21 నుంచి 15 రోజులు వివిధ ప్రాంతాలకు సుమారు 40 మంది కార్పొరేటర్లు వెళ్లారు. దాని నిమిత్తం సుమారు రూ.60 లక్షలు ఖర్చు చేశారు. ఇకపై యాత్ర ఉండదంటూ గత ఆగస్టులో కార్పొరేటర్లంతా ఎలక్ట్రికల్ పరికరాలు కొన్నారు. వాటి విలువ సుమారు రూ.60 లక్షలు ఉంటుంది. పట్టుమని రెండు నెలలు గడవక ముందే మళ్లీ విజ్ఞానయాత్ర అంటూ పలువురు కార్పొరేటర్లు స్టాండింగ్ కమిటీలో ప్రతిపాదన పెట్టి ఆమోదించుకున్నారు. కాగా, ఏడాదిలో మూడుసార్లు యాత్రలేమిటంటూ నగరవాసులు మండిపడుతున్నారు. నగరాభివృద్ధికి సకాలంలో బిల్లులు చెల్లించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు, కార్పొరేటర్లు విజ్ఞాన యాత్రలు అనగానే వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటాన్ని విమర్శిస్తున్నారు. ఏప్రిల్‌లో సుమారు 40 మంది యాత్రకు వెళ్లగా, పదిమంది వెనక్కి వచ్చారు. దానివల్ల అదనంగా సొమ్ము ఖర్చు అయ్యింది. నగరాభివృద్ధికి దోహదపడేలా కాకుండా, ఒకరిపై ఒకరు గొడవలు పడి మధ్యలోనే వెనక్కి వచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.
ఈసారి యాత్రకు బ్రేక్
ఈనెల 6న విజ్ఞాన యాత్ర వెళ్లేందుకు కార్పొరేటర్లు మరోసారి సిద్ధమయ్యారు. ప్రజల నుంచి విమర్శలు రావడంతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకండా వైసీపీ కార్పొరేటర్లు ఏకపక్షంగా వ్యవహరించడంతో యాత్రపై విమర్శలు వచ్చాయి. దీంతో ఈ యాత్రకు బ్రేక్ వేశారు. ప్రభుత్వం కూడా దీన్ని సీరియస్‌గా తీసుకుంది. వైసీపీకి చెందిన ఓ కార్పొరేటర్ స్వలాభం, కమీషన్ల కోసం విజ్ఞాన యాత్ర అంశాన్ని తీసుకొచ్చి ఆమోదించుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు కమిషనర్‌తో పాటు అధికారులపై మండిపడినట్లు సమాచారం. ప్రజాధనాన్ని ఈవిధంగా దుర్వినియోగం చేయటం ఏమిటని ప్రశ్నించడంతో యాత్రకు బ్రేక్ పడిందని తెలిసింది.

# దొనకొండ ప్రాంతంలో పరిశ్రమల కోసం కేటాయించిన భూములు




**దొనకొండకు వరుసగా ప్రాజెక్టులు**

దొనకొండ, నవంబరు 4 దొనకొండలో భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే సోలార్ పవర్ ప్రాజెక్టుతోపాటు బీడీఎల్‌కు చెందిన పరిశ్రమ ఏర్పాటుకు నిర్ణయం జరిగింది. తాజాగా క్యాన్సర్ రీసెర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు సౌత్ కొరియాకు చెందిన సంస్థ, చల్లా గ్రూపులతో ఒప్పందం కుదుర్చుకుంది. మరికొన్ని పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) దొనకొండలో రెండు దశలుగా రూ.1,200 కోట్ల పెట్టుబడితో క్షిపణుల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అందుకు 1,400 ఎకరాల భూమి అవసరమని ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,600 మందికి ఉపాధి అవకాశాలు లభించే అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులన్నీ సకాలంలో వస్తే ఏడాదిలో పరిశ్రమ పనులను ప్రారంభించి, రెండేళ్లకు పూర్తి చేసేలా ఆ సంస్థ ప్రతిపాదించినట్లు తెలిసింది.

అందులోభాగంగా ఇటీవల డీఆర్‌డీవోకు చెందిన ప్రతినిధులు దొనకొండకు వచ్చి ఈ ప్రాంతంలోని భూములు, మౌలిక సౌకర్యాలను క్షుణ్ణంతగా పరిశీలించి భూములకు సంబందించిన పూర్తి సమాచారాన్ని కనిగిరి ఆర్డీవో, స్థానిక తహసీల్దార్ ద్వారా తెలుసుకున్నారు.
ప్రపంచ స్థాయి క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు
సీఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు దొనకొండ ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,260 కోట్లతో ప్రపంచస్థాయి క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు చేయబోతున్నట్లు దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం చైర్మన్ వెల్లడించారు. చల్లా గ్రూప్స్ సంస్థల భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో దీన్ని నిర్మించనున్నట్లు ఆయన ప్రకటించారు. విజయవాడలో సోమవారం ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కేంద్రంలో 1,500 పడకలతో ఇన్ పేషెంట్ వార్డు, క్యాన్సర్ శస్త్ర చికిత్సలు, మెడికల్ స్కూల్, నివాస సముదాయం, బొటానిక్ గార్డెన్ తదితరాలు ఏర్పాటు చేస్తారు. తద్వారా దాదాపు 4వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.
ఆ ఐదేళ్లు ప్రగతి శూన్యం.. మళ్లీ ప్రారంభం
రాష్ట్ర విభజన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు దొనకొండ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని నాడు అసెంబ్లీలో ప్రకటించారు. అనంతరం ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎందరో విదేశీ ప్రతినిధుల బృందాలు పర్యటించి పరిశ్రమల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిశ్రమల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకపోవడంతో పారిశ్రామిక ప్రగతి ఎండమావిగా మారింది. తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో చూపుతున్న చొరవతో దొనకొండ ప్రాంతంలో భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలో దొనకొండ దశ మారి బంగారు కొండగా అభివృద్ధి చెందటం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు.

# ఆక్రమించారు.. దున్నేశారు!



కురిచేడు, నవంబరు 4 : కురిచేడు మండలం ఆవుల మంద పంచాయతీ పరిధిలో పశువుల మేత పోరంబోకు భూమిని వారం రోజుల నుంచి కొంతమంది ఆక్రమించి దున్నుతున్నారు. దీంతో మూగజీవాలకు గ్రాసం చిక్కదని గ్రామస్థులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ రజనీకుమారి ఆ భూములను పరిశీ లించారు. ఆక్రమణదారులకు హెచ్చరికలు జారీ చేసి బోర్డు ఏర్పాటు చేయించారు. కురిచేడు మండలం ఆవులమంద పంచాయతీ పరిధి కొత్తూరు గ్రామ సమపంలో కొండబోడు అనుకుని సర్వే నంబరు 140లో 124.91 ఎకరాల పశువుల మేత పోరంబోకు భూమి ఉంది. వారం రోజుల నుంచి కొందరు ఆ భూమిని ఆక్రమించే యత్నాలు చేస్తున్నారు. ఒక్కొక్కరుగా చెట్లు పీకి చదును చేశారు. మరి కొంతమంది ఇది మాది అంటూ హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఒకరిని చూసి మరొకరు పంటల సాగుకు దిగారు. మేత పోరంబోకు భూమి పూర్తిగా అన్యాక్రాంతమైతే గ్రామంలో పశువులకు గ్రాసం లేకుండా పోయే పరిస్థితి ఎదురవుతుంది. దీంతో పోరంబోకు భూమి ఆక్రమణ విషయమై కొంత మంది గ్రామస్థులు జిల్లా అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈనేపథ్యంలో తహసీల్దార్ రజనీకుమారి మంగళవారం ఆవులమంద గ్రామ పరిధిలో కబ్జాకు గురైన పశువుల మేత పోరంబోకు భూమిని పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే క్షమించేది లేదని హెచ్చరించారు. ఆక్రమణదారులకు ప్రభుత్వ భూమి ఆక్రమణల చట్టం 1905 ప్రకారం ఫాం-7లో నోటీసులు ఇస్తున్నట్లు ఆమె తెలిపారు.

# 'ఉప్పు'డేమంటారో! కరప మండలంలో సాల్ట్ భూములు

**జిల్లాలో 1,245 ఎకరాల సాల్ట్ భూముల అప్పగింతపై ఏమంటారో**
**వీటి ధర తెలపాలని కోరిన చెన్నై డిప్యూటీ సాల్ట్ కమిషనర్**
**తాజాగా ఎకరాకు రూ. 6.50లక్షలు నిర్ణయించిన అధికారుల కమిటీ**
**రూ. 80.92కోట్లు చెల్లించేలా ప్రతిపాదనల నివేదిక పంపిన వైనం**



జిల్లాలో 1,245 ఎకరాల ఉప్పు భూములను పారిశ్రామిక అవసరాలకు వినియోగించాలని భావిస్తున్న రాష్ట్రప్రభుత్వం వీటిని సాల్ట్ కమి షననుంచి తీసుకునే ప్రక్రియలో వేగం పెంచిం ది. ఈమేరకు అనేక తర్జన భర్జనలు, రిజిస్ట్రేషన్ల శాఖతో పలు మదింపుల తర్వాత ఎట్టకేలకు వీటికి ధర నిర్ణయించింది. ఎకరాకు రూ. 6.50లక్ష ల చొప్పున జిల్లాఅధికారుల కమిటీ రేటు ఖరా రు చేసింది. ఈమేరకు మొత్తం 1,245 ఎకరాల కు రూ. 80.92కోట్లు చెల్లించడానికి అంగీకరించిం ది. ఈ మేరకు చెన్నైలోని డిప్యూటీ సాల్ట్ కమిష నర్‌కు చెల్లింపు ప్రతిపాదనల నివేదిక పంపిం చింది. ఈ ధరకు తమ భూములను రాష్ట్ర ప్రభు త్వ మారిటైం బోర్డుకు బదిలీ చేయడానికి సాల్ట్ కమిషన అంగీకరిస్తుందా? లేదా? అనేది తేలా ల్సి ఉంది. కొన్ని నెలల కిందట కాకినాడ, కరప, తాళ్లరేవు మండలాల పరిధిలోని తమ భూము లను స్వయంగా వచ్చి సాల్ట్ కమిషన పరిశీలిం చింది. బహిరంగ మార్కెట్‌లో ధరపై ఆరా తీసి వెళ్లింది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారుల కమి టీ నిర్ణయించిన ధరపై ఏం నిర్ణయం తీసుకుం టుందనేది సస్పెన్సగా మారింది.

పారిశ్రామిక అవసరాలకు..

జిల్లాలో కాకినాడ నగరం పరిధిలోని జగన్నా థపురంలో 117.65 ఎకరాలు, రూరల్ పరిధిలో గురజనాపల్లి, చొల్లంగి గ్రామాల్లో 626.37 ఎకరా లు, పెనుగుదురులో 501.26ఎకరాల ఉప్పు భూ ములున్నాయి. ఇవన్నీ చెన్నైలోని డిప్యూటీ సాల్ట్ కమిషనకు చెందినవి. వీటిపై పూర్తి హక్కులు కమిషనవే. వీటిని సాల్ట్ కమిషన ఎన్నోఏళ్లుగా ఎందుకూ వినియోగించకుండా ఖాళీగా వదిలే సింది. ఈనేపథ్యంలో వీటిని సేకరించి ఆ భూ ములను పారిశ్రామిక అవసరాలకు వినియోగిం చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. జిల్లా కేంద్రం కాకినాడకు ఆనుకుని ఇవి ఉండడం, మ రికొన్ని 216జాతీయరహదారిని ఆనుకుని ఉన్నా యి. దీంతో పలు కంపెనీలకు వీటిని కేటాయిం చి పారిశ్రామిక అవసరాలు తీర్చాలని భావిస్తోం ది. దీంతో ఈ 1245.28 ఎకరాల భూములను తమకు విక్రయించాలని రాష్ట్రప్రభుత్వం కొన్ని నె లల కిందట చెన్నైలోని డిప్యూటీ సాల్ట్ కమిషన ర్‌ను కోరింది. కమిషన వినియోగించనందున, రాష్ట్రప్రభుత్వ అధీనంలోని ఏపీ మారిటైం బోర్డు కు భూములను బదలాయించాలని కోరింది. దీంతో కమిషన స్పందించి ఆ భూములకు ధర ఎంత చెల్లిస్తారో తెలియజేస్తే సమ్మతి ప్రకారం మారిటైం బోర్డుకు భూములు అప్పగిస్తామని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఈ భూముల ధరను నిర్ణయించేందుకు రాష్ట్రప్రభుత్వం ఈఏడాది జూ నలో జిల్లాస్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీ కొన్ని నెలలుగా కరప, తాళ్లరేవు, కాకినాడ మండలాల పరిధిలోని ఉప్పు భూములను పరిశీలించింది. ఆయా మండలాల తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్లు వీటిని అధ్యయనం చేశారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మార్కెట్ విలువ, ప్రభుత్వ ధరలను పరిగణనలోకి తీసుకుని కసరత్తు జరిపారు. ఈ మేరకు ఆ భూములకు ఎంత ధర చెల్లించవ చ్చనేదానిపై పలు కోణాల్లో విశ్లేషించి జేసీకి నివేదిక అందజేశారు. వీటిని మరోసారి అధ్యయ నంచేసిన కలెక్టర్ ఎట్టకేలకువీటికి ధర నిర్ణయిం చారు. ఉప్పు భూముల వినియోగం అనుకూల త, ప్రభుత్వధరలు, మార్కెట్ పరిస్థితులు అన్నీ కూలంకుషంగా చర్చించి ఎకరాకు రూ. 6.50లక్ష ల ధర నిర్ణయించారు. మొత్తం 1,245.28 ఎకరా లకు రూ. 80.92కోట్ల వరకు చెల్లించడానికి సమ్మ తి ప్రకటించారు. ఈమేరకు జిల్లాస్థాయి అధికా రుల కమిటీ నిర్ణయించిన ధరల ప్రతిపాదన లను చెన్నై డిప్యూటీ సాల్ట్ కమిషనకు కాకినాడ లోని సాల్ట్ సూపరింటెండెంట్ కార్యాలయ అధి కారుల ద్వారా వివరించారు. గతంలో ఈభూ ముల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు ప్రయత్నాలు జరిగాయి. సాల్ట్ కమిషననుంచి స్పందన లేక భూకేటాయింపులు నిలిచిపోయాయి.

ఏం చేస్తారో..

జిల్లాస్థాయి అధికారుల కమిటీ నిర్ణయించిన ధరపై ఇప్పుడు చెన్నైలోని డిప్యూటీ సాల్ట్ కమిషనర్ కార్యాలయం ఏం చేస్తుందనేది తేలాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఖరారు చేసిన ధరపై సాల్ట్ కమిషన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ధర సరిపోతుందా? లేదా? అనేది తేల్చి చెప్పాల్సి ఉంది. ఈ భూములపై కొంతకాలం కింద చెన్నైనుంచి సాల్ట్ కమిషన కార్యాలయంనుంచి కొందరు అధికారులు పరిశీలన జరిపారు. చొల్లంగి, పెనుగుదురు ప్రాంతాల్లో పర్యటించి హైవేను ఆను కునిఉన్న భూములు కావడంతో ధర భారీగా వస్తుందని అంచనా వేశారు. ఇప్పుడు ఎకరాకు రూ. 6.50లక్షలు ఖరారుతో ఆ ధరకు సాల్ట్ కమిషన ఎలా స్పందిస్తుందనేది చూడాల్సిఉంది. సరిపోదు పెంచాలని కోరితే కొంత పరి గణనలోకి తీసుకునే అవకాశం ఉందా?అనేది అధికారుల కమిటీ తేల్చాలి. సాధ్యమైనంత తొందర్లోనే ధరకు సంబంధించి సాల్ట్ కమిషన నుంచి స్పష్టత రానుంది. ఉప్పు భూముల్లో పారిశ్రామికపార్కు ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులోను సాల్ట్‌భూములను కంపెనీలకు కేటాయించాలనే ప్రతిపాదన వచ్చింది.

# రూ.100కోట్లతో ఉద్యాన క్లస్టర్

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సరికొత్త నిర్ణయం**
**ఆయా వర్గాల ప్రతినిధులతో అధికారుల వర్క్‌షాప్**
**ఉద్యాన పంట ఉత్పత్తులకు విలువ జోడింపు ప్రధానాంశం**




ఒంగోలు, నవంబరు 4 ఉద్యాన పంట ఉత్పత్తులకు విలువ పెంపు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభించేలా క్లస్టర్ విధానం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా సిద్ధమయ్యాయి. ఈ ఏడాది నుంచి అమలు చేయనున్న విధానంలో ఉద్యాన పంటలు అధికంగా ఉండే జిల్లాల్లో గరిష్ఠంగా రూ. 100 కోట్లతో క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వాలు భారీ సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించాయి. అందులో మన జిల్లా కూడా ఎంపికైంది. క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చే వారిని గుర్తించేందుకు అధికారులు మంగళవారం ప్రత్యేక వర్క్‌షాపు నిర్వహించారు. ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ గోపీచంద్ నేతృత్వంలో స్థానిక కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కోల్డ్ స్టోరేజీ యజమానులు, ఆ రంగంలో ఉన్న అభ్యుదయ పారిశ్రామిక వేత్తలు, ఎగుమతిదారులు, తోటల సాగుపై రైతులను ప్రోత్సహించే స్వచ్ఛంద సంస్థలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. హార్టికల్చర్ మిషన్ రాష్ట్ర డైరెక్టర్ వై.విద్యాశంకర్, నాబార్డు డీజీఎం రవికుమార్, ఏపీఎంఐపీ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, ఉ ద్యాన పంటల శాస్త్రవేత్త ఎం.రవీంద్రబాబులు హాజరై పలు అంశాలను వివరించారు.

40శాతం రాయితీ

ప్రధానంగా ఉద్యాన పంటల క్లస్టర్ ఏర్పాటుకు అవసరమైన విధి విధానాలు, కేంద్ర, రాష్ట్ర హార్టికల్చర్ మిషన్ల ద్వారా అందే రాయితీలను అధికారులు వివరించారు. సాంకేతిక సలహాలు, ఉద్యాన పంటల సాగు పెంపు, తక్కువ ఖర్చుతో అధిక ఉత్పత్తి, ప్రాసెసింగ్, ఎగుమతులు, యూనిట్ ఏర్పాటు వల్ల రైతులకు జరిగే మేలు, యూనిట్ ఏర్పాటుకు నిధుల సమీకరణ తదితరాలను వెల్లడించారు. క్లస్టర్ యూనిట్ ఏర్పా టుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలు మూడు మాసాల్లో సమగ్ర వివరాలతో ప్రభుత్వానికి దరఖాస్తు చేయాల్సి ఉంది. గరిష్ఠంగా రూ. 100 కోట్లతో క్లస్టర్ ఏర్పాటుకు అవకాశం ఉందని, అందులో 40శాతం రాయితీ లభిస్తుందని ఉద్యాన శాఖ ఏడీ గోపీచంద్ తెలిపారు.

# తెలుగు రాష్ట్రాల్లో బుధవారం వాతావరణం ఎలా ఉంటుందంటే

%కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమమధ్య బంగాళాఖాతంలో సముద్ర మట్టానికి సగటున 0.9 కి.మీ ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బుధవారం (05-11-2025) కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు. గురువారం నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అకస్మాత్తుగా ఉరుములు,మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు చెట్ల క్రింద నిలబడరాదని సూచించారు. మంగళవారం సాయంత్రం 5 గంటలకు బాపట్లలో 61.5మిమీ, నంద్యాల(జి) నందికొట్కూరులో 51.7మిమీ, బొల్లవరంలో 43.5మిమీ చొప్పున వర్షపాతం నమోదైందన్నారు. ఇక తెలంగాణలో నవంబర్ 6 వరకు కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆ తర్వాత రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని ఐఎండీ తెలిపింది. ఉమ్మడి



హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్‌తో పాటు నిర్మల్ జిల్లాల్లో బుధ, గురువారాల్లో ప్రధానంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయి.

# కృష్ణా జిల్లా నుంచి కీలక పొలిటికల్ డెవలప్‌మెంట్.. వంశీ ఈజ్ బ్యాక్..



**గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. ఆయన పొలిటికల్ కమ్ బ్యాక్ ఇచ్చారు. కృష్ణా జిల్లాలో జగన్ మోహన్ రెడ్డితో కలిసి పంట నష్టాలను పరిశీలించడమే కాదు, వైఎస్సార్‌సీపీ కార్యకలాపాల్లో కూడా పాల్గొనడం ప్రారంభించారు. ..**

వల్లభనేని వంశీ.. ఆంధ్రా రాజకీయాల్లో పరిచయం అక్కర్లేని పేరు. 2019లో టీడీపీ తరుఫున గెలిచిన ఆయన.. ఆ తర్వాతి కాలంలో వైసీపీ సానుభూతిపరుడిగా మారాడు. అంతేనా.. టీడీపీ అగ్ర నేతలపై తన మార్క్ కామెంట్స్‌తో కాకరేపారు. కట్ చేస్తే.. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాతి కాలంలో.. వంశీపై దాదాపు 17 కేసులు నమోదు కావడంతో, ఆయన జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. ఒక దశలో అసలు వంశీ బయటకు వస్తారా అని అనుకునే పరిస్థితి ఏర్పడింది. జైలులో కొన్ని నెలలు గడిపిన అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన వంశీ, ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉ ంటూ ప్రశాంత జీవితాన్ని గడిపారు. బాగా సన్నబడి.. జుట్టుకు కలర్ వేయకుండా పూర్తిగా మారిపోయిన వంశీ.. ఆ తర్వాత కూడా అదే లుక్ కంటిన్యూ చేశారు. ఏ కార్యక్రమాల్లోనూ పాల్గొనకుండా, ఇంటికే పరిమితమై కోర్టు కేసులపైనే దృష్టిని కేంద్రీకరించారు. ఒక దశలో ఆయన వైఎస్సార్‌సీపీని వదిలి, రాజకీయాలనుంచి పూర్తిగా తప్పుకుంటారని వార్తలు కూడా వినిపించాయి. అయితే తాజా పరిస్థితులు చూస్తుంటే.. అవన్నీ కేవలం రూమర్స్‌గానే కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లు స్తబ్దుగా ఉన్న ఆయన ఇప్పుడు మళ్లీ రాజకీయాల్లో క్రమంగా చురుకుగా మారుతున్నారు. తాజాగా వంశీ, వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కృష్ణా జిల్లా పర్యటనలో పాల్గొని అందరినీ ఆశ్చర్యపరిచారు. గూడూరు ప్రాంతంలో జగన్‌తో కలిసి కారులో పంట నష్టాలను పరిశీలించిన వంశీని చూసి, ఆయన మళ్లీ రాజకీయాలను సీరియస్‌గా తీసుకుంటున్నారనే అభిప్రాయం అనుచరుల్లో నెలకొంది.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



**క్రైమ్ కౌంటర్ న్యూస్ , నవంబర్ 04 04 క్రిష్ణా :** రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 70వ రోజుకు చేరుకుంది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం మంగళవారం మరోసారి జనసంద్రంగా మారింది. మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ప్రజలు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు తరలివచ్చారు. సుమారు నాలుగు గంటల పాటు సాగిన ఈ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ దాదాపు 4 వేల మందికి పైగా ప్రజలను స్వయంగా కలిసి వారి సమస్యలను ఓపికగా విన్నారు. ప్రతి ఒక్కరినీ పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. సమస్య తీవ్రతను బట్టి అక్కడికక్కడే అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించే బాధ్యత తమదని, అందరికీ అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్రజాదర్బార్‌కు వచ్చిన వారిలో అధికశాతం మంది గత వైసీపీ ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను, అన్యాయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గత ప్రభుత్వంలో తమపై అక్రమ కేసులు బనాయించారని, ఆస్తులు లాక్కున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ నేతల ప్రోద్బలంతో తన భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని శ్రీకాకుళం జిల్లాకు చెందిన టీడీపీ కార్యకర్త దనపాన హరికృష్ణ మంత్రి లోకేశ్ కు ఫిర్యాదు చేశారు. గుంటూరు జిల్లా కాకుమానుకు చెందిన మెరిగల రవిబాబు, తన వారసత్వ భూమిని వైసీపీ కార్యకర్త కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, పోలీసులు స్పందించడం లేదని వాపోయారు. టీడీపీ సానుభూతిపరుడిననే కారణంతో అతిథి అధ్యాపకుడి ఉద్యోగం నుంచి తొలగించారని కర్నూలు జిల్లాకు చెందిన ఉలిద్ర రవి మంత్రికి తన గోడును వెళ్లబోసుకున్నారు. ఈ ఫిర్యాదులపై విచారణ జరిపి తగిన న్యాయం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ఉద్యోగ, కార్మిక సంఘాల ప్రతినిధులు కూడా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న హెల్త్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని అన్ ఎంప్లాయిస్ పారా మెడికల్ హెల్త్ అసిస్టెంట్ అసోసియేషన్ కోరింది. ఏపీ జెన్ కో, ట్రాన్స్ కో, డిస్కమ్స్‌లో పనిచేస్తున్న 23,500 మంది కాంట్రాక్టు కార్మికుల సేవలను క్రమబద్ధీకరించి, వేతన సవరణ చేయాలని ఆంధ్ర రాష్ట్ర పవర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు గూడెంలలో కొత్త పాఠశాలలు మంజూరు చేయాలని గిరిజన సంఘం ప్రతినిధులు కోరారు.

## సినిమా





# ట్రాక్ తప్పుతున్నాడా..?

తెలుగు ఇండస్ట్రీలో నటకిరీటి రాజేంద్రప్రసాద్ పేరు చెప్పగానే కామెడీ, ఎమోషనల్ పాత్రలు గుర్తొస్తాయి. కానీ ఇటీవల కాలంలో ఆయన మాటలు మాత్రం ఓవర్ బిల్డప్‌తో నిండిపోయి, మిస్‌ఫైర్ అవుతున్నాయి. రాబిన్ హుడ్ సినిమా ప్రమోషన్స్‌లో తన పాత్ర నచ్చకపోతే పేరు మార్చుకుంటానని, మాస్ జాతర క్లైమాక్స్ చూసి విజిల్స్ పడకపోతే ఇండస్ట్రీ నుంచి వెళ్ళిపోతానని చెప్పడం ఇందుకు ఉదాహరణలు. ఈ స్టేట్‌మెంట్స్ ఆయనకు ట్రోలింగ్ తెచ్చిపెట్టాయి. ఇలాంటి ఓవర్ కాన్ఫిడెంట్ మాటలు ప్రచారం కోసమే అయినా.. సినిమా ఫలితం బట్టి బూమరాంగ్ అవుతున్నాయని అంటున్నారు నెటిజన్లు. మాస్ జాతర రిలీజ్ తర్వాత రాజేంద్రప్రసాద్ మాటలను బాగా వైరల్ చేస్తున్నారు కొందరు. సినిమా ఎలా ఉందనే విషయం పక్కనబెడితే రాజేంద్రుడి స్పీచ్ మాత్రం ట్రెండింగ్‌లోకి వచ్చేసింది.

ఇదంతా పబ్లిసిటీ స్టంట్ అయినా.. సీనియర్ నటుడిగా ఇంత బోల్డ్‌గా మాట్లాడటం ఇండస్ట్రీలో చర్చనీయాంశమైంది. 2024 అక్టోబర్‌లో రాజేంద్రప్రసాద్ కూతురు గాయత్రి గుండెపోటుతో మరణించింది. ఆమెకు భర్త, చిన్న కూతురు ఉన్నారు. గాయత్రి లవ్ మ్యారేజ్ చేసుకున్న తర్వాత కొంతకాలం తండ్రితో మాట్లాడలేదు. ఆయన ఆమెను తల్లిలా చూసుకునేవారు.. ఈ దురదృష్టకర ఘటన ఆయనపై తీవ్ర మానసిక ప్రభావం చూపింది. షూటింగ్‌లో ఉండగా వార్త విని హాస్పిటల్‌కు చేరుకున్నా.. ఆమెను చివరిసారి చూడలేకపోయాను అంటూ కన్నీరు పెట్టుకున్నాడు రాజేంద్ర ప్రసాద్. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి సెలబ్రిటీలు అప్పుడు వచ్చి సంతాపం తెలిపారు. ఈ ట్రాజెడీ తర్వాత ఆయన మాటలు కాస్త ట్రాక్ తప్పుతున్నాయి.

మొదట్లో కూతురు పోయిన బాధలో మాట్లాడుతున్నాడులే అని వదిలేసారు కానీ రాను రాను ఆ మాటలు కాస్త ట్రాక్ తప్పుతున్నాయనే విమర్శలు ఎక్కువగానే వస్తున్నాయి. దుఃఖం నుంచి బయటపడేందుకు సినిమాలపై ఎక్కువ ఫోకస్ పెట్టి, కాన్ఫిడెంట్ స్టేట్‌మెంట్స్ ఇస్తున్నారేమో అనే చర్చ కూడా జరుగుతోంది. రాజేంద్రప్రసాద్ స్టేట్‌మెంట్స్ రిలీజ్ ముందు బజ్ క్రియేట్ చేస్తున్నాయి కానీ, సినిమా ఫలితం బట్టి బ్యాక్‌ఫైర్ అవుతున్నాయి. రాబిన్ హుడ్‌లో ఆయన పాత్రకు మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది.. కానీ సినిమా అంచనాలు నెరవేరలేదు. మాస్ జాతరలో క్లైమాక్స్‌లో ఆయన రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్ రివీల్ బాగున్నా.. మొత్తం సినిమా రొటీన్ స్టోరీ లైన్‌తో ఉంది. దాంతో ఇండస్ట్రీ వదిలేసి వెళ్తా అనే మాటలు ట్రోల్స్‌కు గురయ్యాయి.

నాగవంశీ లాంటి ప్రొడ్యూసర్లు కూడా ఇలాంటి స్టేట్‌మెంట్స్‌తోనే గతంలో ట్రోల్ అయ్యారు. అందుకే మొన్న మాస్ జాతర ఈవెంట్‌లో నాగవంశీ అస్సలేమీ మాట్లాడలేదు. అదే ఈవెంట్‌లో రాజేంద్రప్రసాద్ మాటలు పబ్లిసిటీకి ఉపయోగపడ్డాయి. కానీ లాంగ్ టర్మ్‌లో ఈ మాటలు ఆయన ఇమేజ్‌కు హాని కలిగిస్తున్నాయంటున్నారు అభిమానులు. రాజేంద్ర ప్రసాద్ లాంటి సీనియర్ ఆర్టిస్ట్ ఇలాంటి బోల్డ్ స్టేట్‌మెంట్స్ ఇవ్వడం ఇండస్ట్రీలో కొత్త ట్రెండ్‌ను సూచిస్తోంది. కూతురు మరణం తర్వాత ఆయన మానసికంగా కుంగిపోయి, సినిమాల ద్వారా బయటపడే ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఈ ఓవర్ హైప్ మిస్‌ఫైర్ అవుతుంది కాబట్టి కాస్త చూసుకుని మాట్లాడితే బెటర్ అంటున్నారు విశ్లేషకులు. మరి రాజేంద్రుడు మారతాడా.. మాట అదుపులో ఉంచుకుంటాడా అనేది చూడాలిక.





# ఆరోగ్యంతో పాటు అందానికి..

స్ట్రాబెర్రీలు ఎంత ఆకర్షణీయంగా కనిపిస్తాయో, తినడానికి కూడా అంతే రుచికరంగా ఉంటాయి. స్ట్రాబెర్రీలలో ఫ్లేవనాయిడ్లు ఉంటాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. రోజూ స్ట్రాబెర్రీలను తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. వ్యాధుల నుండి రక్షిస్తుంది. స్ట్రాబెర్రీలలో యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. అధిక రక్తపోటు ఉన్న వృద్ధులకు స్ట్రాబెర్రీలు తినడం ప్రయోజనకరంగా ఉంటుంది. స్ట్రాబెర్రీలలో పొటాషియం అధికంగా ఉంటుందని, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

స్ట్రాబెరీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. గ్లైసెమిక్ సూచీ కూడా తక్కువగా ఉంటుంది. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగనివ్వకుండా చేస్తాయి. అంతేకాదు, ఇది గుండె ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది. శరీరంలో మంచి కొలెస్ట్రాల్ పెంచుతుంది. తద్వారా గుండె సమస్యలు రాకుండా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. రోజూ స్ట్రాబెర్రీలను తినడం వల్ల శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచుతుంది. దీర్ఘకాలిక మలబద్ధకానికి చికిత్స చేస్తుంది .

స్ట్రాబెరీలో విటమిన్ సి ఉంటుంది. ఇది సీజనల్ జబ్బులు రాకుండా కాపాడుతుంది. స్ట్రాబెరీలో ఉండే విటమిన్ సి, ఎలెజిక్ యాసిడ్ కొల్లాజెన్ ఉత్పత్తికి తోడ్పడుతుంది. దీంతో మీ చర్మం సన్ డ్యామేజ్ కాకుండా ఉంటుంది. యాంటీఆక్సిడెంట్ గుణాలు అధికంగా ఉండే ఈ పండు వృద్ధాప్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. దీనిని తీసుకోవడం వల్ల ముడతలు అదుపులో ఉండి, యవ్వన చర్మాన్ని ఎక్కువ కాలం కాపాడుతుంది.



# తొక్కే కదా అని పారేయకండి..

నిమ్మ తొక్కలు నిజంగా ఇంట్లో ఒక మాయాజాలం చేస్తుంది. వాటిని పారవేయడం చేయకండి. దీంతో క్లీనింగ్, చర్మాన్ని తాజాగా ఉంచడం కోసం లేదా మీ ఇంటిని మంచి వాసనతో నింపడం కోసం వరకు నిమ్మ తొక్కలు ప్రతిచోటా ఉపయోగకరంగా ఉంటాయి. కాబట్టి, తదుపరిసారి మీరు నిమ్మకాయను జ్యూస్ చేసినప్పుడు, దానిని పారవేయడానికి బదులుగా, తొక్కను ఉపయోగించండి. ఇది మీ ఇంటిని స్థిరంగా ఉంచుతుంది. మీ డబ్బును ఆదా చేస్తుంది.

నిమ్మ తొక్కలలో ఉండే సహజ నూనెలు, విటమిన్ సి మన చర్మం, జుట్టు, ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ తొక్కలు బ్యాక్టీరియాను చంపడానికి, దుర్వాసనలను తొలగించడానికి, వస్తువులను ప్రకాశవంతం చేయడానికి సహాయపడతాయి. ఈ తొక్కలో లభించే ముఖ్యమైన పోషకాలు ఇక్కడ ఉన్నాయి.

విటమిన్ సి: ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. కణాల నష్టాన్ని నివారిస్తుంది. ఫైబర్, పెక్టిన్: ఇవి జీర్ణవ్యవస్థకు సహాయపడతాయి. త్వరగా ఆకలి వేయకుండా, ఎక్కువసేపు కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తాయి.

ఫ్లేవనాయిడ్స్, డి-లిమోనీన్: ఇవి కొవ్వు జీవక్రియను పెంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం: ఇవి ఎముకల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. శరీర విధులను నియంత్రిస్తాయి.

కొవ్వు జీవక్రియ మీరు బరువు పెరగటం గురించి ఆందోళన చెందుతుంటే, ఖచ్చితంగా మీ ఆహారంలో నిమ్మ తొక్కను చేర్చుకోండి. ఇది బరువు తగ్గడానికి బాగా సహాయపడుతుంది. నిమ్మ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది ఆకలిని తగ్గిస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. అందువలన, ఇది కేలరీల తీసుకోవడం నియంత్రించడంలో సహాయపడుతుంది.

ముఖ్యంగా, నిమ్మ తొక్కలోని %�π%- లిమోనీన్ అనే సమ్మేళనం శరీర కొవ్వును కాల్చడానికి జీవక్రియను మెరుగుపరుస్తుంది. ఈ సహజ నూనె బొడ్డు కొవ్వును కరిగించడంలో చాలా ప్రభావవంతంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియకు సహాయపడుతుంది. ఇది కొవ్వును సమర్థవంతంగా కరిగించి బరువు నిర్వహణకు మద్దతు ఇస్తుంది.

నిమ్మ తొక్కను పేస్ట్ లా ఎలా ఉపయోగించాలి? మీ దినచర్యలో నిమ్మ తొక్కలను చేర్చుకోవడం చాలా సులభం. వాటిని బాగా కడిగి, ఎండలో లేదా స్టవ్ మీద తక్కువ మంట మీద ఆరబెట్టండి. వాటిని బ్లెండర్ లో మెత్తగా పొడి చేయండి. ఈ పొడిని ప్రతి ఉదయం ఒక గ్లాసు నీటిలో లేదా గోరువెచ్చని నీటిలో కలిపి త్రాగాలి.

# గాయం కారణంగా ఛాన్స్ మిస్ చేసుకున్న స్టార్ క్రికెటర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్?లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి? ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది? వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం.

భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన




విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు. "బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు.

సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది. సిడ్నీ థండర్ జట్టు తమ మొదటి మ్యాచ్‌ను డిసెంబర్ 16న హోబర్ట్ హరికేన్స్‌తో ఆడాల్సి ఉంది. ఈ మధ్యలో అశ్విన్‌కు %×ు%20 లీగ్‌లో ఏ జట్టు కూడా కొనుగోలు చేయకపోవడం గమనార్హం.

# ఆరంగేట్రంలోనే హాఫ్ సెంచరీ.

సౌత్ ఆఫ్రికా క్రికెట్‌కు సంబంధించిన ఓ యువ సంచలనం ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీకి చెందిన టీనేజ్ సెన్సేషన్, లువాన్-డ్రే ప్రిటోరియస్ తన తొలి వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. పాకిస్థాన్‌తో ఫైసలాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన ఈ లెఫ్ట్ హ్యాండర్, కేవలం 47 బంతుల్లోనే తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. అంతేకాదు, ఈ 19 ఏళ్ల యువ ఆటగాడు.. క్రికెట్ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ నెలకొల్పిన 30 ఏళ్ల రికార్డును బద్దలు కొట్టి, సౌత్ ఆఫ్రికా తరఫున అతి పిన్న వయసులో వన్డే హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.సౌత్ ఆఫ్రికా యువ బ్యాట్స్‌మెన్ లువాన్-డ్రే ప్రిటోరియస్ తన అంతర్జాతీయ కెరీర్‌ను అద్భుతంగా ప్రారంభించాడు. పాకిస్థాన్‌తో ఫైసలాబాద్‌లో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో అతను తనదైన స్ట్రోక్స్ ఆడారు. ఈ లెఫ్ట్ హ్యాండర్ కేవలం 47 బంతుల్లో వేగవంతమైన హాఫ్ సెంచరీ సాధించాడు. ప్రిటోరియస్ తనదైన దూకుడైన ఆటను ప్రదర్శించాడు. పాకిస్థాన్ పేసర్ నసీమ్ షా తొలి ఓవర్‌లోనే రెండు బౌండరీలు కొట్టడం ద్వారా తన వన్డే కెరీర్‌ను ఆరంభించాడు. స్పిన్నర్ సల్మాన్ అలీ ఆగా బౌలింగ్‌లో రెండు ఫోర్లు, ఒక సిక్సర్ బాదాడు. అబ్రార్ అహ్మద్ బౌలింగ్‌లో సింగిల్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.తొలి మ్యాచ్‌లోనే హాఫ్ సెంచరీ సాధించడంతో, ప్రిటోరియస్ సౌత్ ఆఫ్రికా క్రికెట్ చరిత్రలో 30 ఏళ్లుగా ఉన్న ఒక పెద్ద రికార్డును బద్దలు కొట్టాడు. 19 ఏళ్ల 222 రోజుల వయసులో హాఫ్ సెంచరీ సాధించడం ద్వారా, లువాన్-డ్రే ప్రిటోరియస్ సౌత్ ఆఫ్రికా తరఫున వన్డేల్లో అతి పిన్న వయసులో 50 పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను 1996లో 20 ఏళ్ల 93 రోజుల వయస్సులో ఇంగ్లాండ్‌పై హాఫ్ సెంచరీ సాధించిన క్రికెట్ దిగ్గజం జాక్వెస్ కల్లిస్ రికార్డును బద్దలు కొట్టాడు. ఈ జాబితాలో క్వింటన్ డి కాక్ కూడా ఉన్నాడు. ప్రిటోరియస్ ఇప్పటికే మూడు ఫార్మాట్లలో తన ప్రతిభను చాటుకున్నాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ ఈ యువకుడిని ముందుగానే గుర్తించింది. ఈ ఏడాది జూలైలో జింబాబ్వేతో జరిగిన టెస్ట్ అరంగేట్రంలోనే ప్రిటోరియస్ 160 బంతుల్లో 153 పరుగులు సాధించి అద్భుతంగా రాణించాడు. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఐపీఎల్?లో, రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ నితీష్ రాణా స్థానంలో ఈ 19 ఏళ్ల యువ ఆటగాడిని కొనుగోలు చేసింది. ఫ్రాంచైజీ అతన్ని దీర్ఘకాలిక పెట్టుబడిగా భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అద్భుతమైన ప్రదర్శనల నేపథ్యంలో రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ ఐపీఎల్ 2026 సీజన్ కంటే ముందు అతన్ని అట్టిపెట్టుకునే అవకాశం ఎక్కువగా ఉంది.



Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .H NO : 21-119, WEST IBRAHIMPATNAM, KRISHNA, ANDHRA PRADESH - 521456.. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2844. Ph:9849707349 . email:kvp6858@gmail.com.